# హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ ఇవ్వాలి

- పట్టణంలోని వార్డుల్లో ప్రచారం
- అభివృద్ధిని వివరిస్తున్న నాయకులు

సిద్దిపేట టౌన్, నవంబర్ 6 : మంత్రి హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా గులాబీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. పట్టణంలోని 5, 20, 37 వార్డుల్లో కౌన్సిలర్ల నేతృత్వంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావును అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని కోరారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పట్టణంలోని 37 వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



23వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## 23వార్డులో..

సిద్దిపేట, నవంబర్ 6 : మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీతో రికార్డు స్థాయి విజయాన్ని అందించేందుకు కృషిచేస్తున్నామని 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ అన్నారు. సోమవారం కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ప్రతి ఒక్కరిని కలిసి నవ సిద్దిపేట పుస్తకాన్ని కాలనీవాసులకు అందజేసి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల సాయిరామ్, దయాకర్ నాయకం కరుణాకర్, కృష్ణ, సూర్య భానుప్రకాశ్, బాలరాజు, సుజాత పాల్గొన్నారు.

## ఇంటింటికీ గులాబీ దళం

సిద్దిపేట రూరల్, నవంబర్ 6 : సిద్దిపేట రూరల్ మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం రాఘువాపూర్, చింతమడకలో ఇంటింటికీ గులాబీ శ్రేణులు ప్రచారం చేపట్టారు. తొమ్మిదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని మరువొద్దని ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. రాఘువాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రచారం చేయగా, చింతమడకలో ఇంటింటికీ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



రాఘువాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రచారం చేస్తున్న నాయకులు



చింతమడకలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



మంత్రి హరీశ్‌రావుకు మద్దతు తెలుపుతున్న శేఖర్‌రావుపేట గ్రామస్తులు

# మంత్రి హరీశ్‌రావుకే మా ఓటు

### మద్దతు తెలిపిన శేఖర్‌రావుపేట గ్రామస్తులు

నారాయణరావుపేట, నవంబర్ 6 : మండలంలోని శేఖర్‌రావుపేట గ్రామస్తులు మంత్రి హరీశ్‌రావుకు సోమవారం మద్దతు తెలిపారు. నూతన పంచాయతీ ఏర్పాటుకు సహకరించిన మంత్రికే తమ ఓటు వేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో లక్షన్నర మెజార్టీతో గెలుపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ హరీశ్, సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



ఎన్నికల గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 6 : కలెక్టరేట్ సముదాయం వద్ద నిర్మించిన ఎలక్షన్ గోడౌన్‌లో రూ.2.20 కోట్లతో నిర్మించిన మొదటి అంతస్తు గోడౌన్, ముందు భాగంలో నిర్మించిన గదిని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్‌పాటిల్ సోమవారం పరిశీలించారు. నియోజకవర్గాల వారీగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి, అన్ని సమకూర్చాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో కౌంటిగ్ పూర్తి కాగానే ఈవీఎం మిషన్లను గోడౌన్‌లో భద్రపర్చాలని అధికారులకు తెలిపారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, ఆర్‌అండ్‌బీ ఈఈ రాములు, డీఈ వెంకటేశ్ ఉన్నారు.

## కుక్కల దాడిలో చిన్నారులకు తీవ్రగాయాలు

సిద్దిపేట టౌన్, నవంబర్ 6 : వీధికుక్కల దాడిలో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడిన ఘటన సిద్దిపేటలో సోమవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో వీధికుక్కలు ఏకకాలంలో ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటూ పక్కనే ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై దాడి చేశాయి. శంకర్‌నగర్‌లో ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న మరో బాలుడిపై దాడి చేసి గాయగా, స్థానికులు చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట టౌన్, నవంబర్ 6 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 సంవత్సరానికి అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేయనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజనీతి శాస్త్రం 1, అర్థశాస్త్రం 1 పోస్టులను భర్తీ చేస్తామని, అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సంబంధింత పీజీ కోర్సుల్లో 55శాతం మార్కులతో పాసై ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం ఉండాలని తెలిపారు. నెట్, సెట్ ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ నెల 8 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 9న కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### -అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) మల్లారెడ్డి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 6 : చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ(లా అండ్ ఆర్డర్) మల్లారెడ్డి తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణ శివారులో పొన్నాల చెక్ పోస్ట్ వద్ద అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా ఆధారాలు లేని నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులను, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 10 చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు, ఎస్సై కిరణ్, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పొన్నాల చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు

# కారు గుర్తుకు ఓటేయండి

అక్కన్నపేట, నవంబర్ 6 : కారు గుర్తుకే ఓటేసి సతీశ్‌కుమార్‌ను మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు అన్నారు. సోమవారం మండలంలోని అంతకపేట, జనగామ, పెద్దతండా, కట్కూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, మాజీ జడ్పీటీసీలు మాలోత్ బీలూనాయక్, రామచంద్రం, శోభారాణి, గిరిజన నేతలు గుగులోత్ తిరుపతి, రాజునాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



జనగామలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.